01ATP12F_01ATP12F.qxd 12-01-2025 PM 11:41 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 13 జనవరి 2025 పేజీలు : 04

# టిడిపి సీనియర్ నేత జెవిఎస్ గుండెపోటుతో కన్నుమూత

బాలయ్య, జెసి దివాకర్ రెడ్డి దిగ్భ్రాంతి | నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు | నేడు అంత్యక్రియలు





జేవిఎస్ భౌతిక కాయంకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, గుండుమల

**హిందూపురం జనవరి 12 ప్రభాతవార్త**

హిందూపురం రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్, సాధు చెట్టి సంఘం అధ్యక్షులు జె.ఇ. వెంకటస్వామి(70) గుండెపోటుతో ఆదివారం ఉదయం కన్నుమూ శారు. కొద్దిరోజుల క్రితం గుండె, మధుమేహం సంబంధిత సమస్యలతో అస్వస్థతకు గురై బెంగళూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. బెంగళూరు నుంచి మధ్యాహ్నం హిందూపురానికి భౌతిక కాయం చేరుకోగానే వివిధ పార్టీల రాజకీయ ప్రముఖులు, జేవీఎస్ ఫ్యాన్స్, సాధుశెట్టి కుల సంఘ సభ్యులు భారీగా సంఖ్య లో తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జేవీఎస్ తనయులు మున్సిపల్ మాజీ చైర్మన్ జెవి అనిల్ కుమార్, జెవి వేణుగోపాల్ తో మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో నిజాయితీ కలిగిన ముఖ్య నేతను కోల్పోయానని బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, సీనియర్ నేత జెసి దివాకర్ రెడ్డి ఫోన్ చేసి పరామర్శించారు. తనకు ఎంతో ఆప్తుడైన వెంకటస్వామి ని కోల్పోయానని పేర్కొన్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హిందూపురం చేరుకొని జేవిఎస్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధైర్యవంతుడైన నాయకుడని పార్టీ కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ, మడకశిర టిడిపి ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి కూడా ఇక్కడికి వచ్చి పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు. వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి, వైసిపి నాయకులు శ్రీరామ రెడ్డి జనసేన నాయకులు నిమ్మకాయల రాము, జెవిఎస్ ఆప్తమిత్రులైన కురుబ అశోక్, నర్సోజి, బ్యాంక్ శివకుమార్, అజంతా శేఖర్ తదితరులతోపాటు వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు తరలివచ్చి నివాళులర్పించారు. జేవిఎస్ అంత్యక్రియలు సోమవారం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గోకులాలతో వ్యవ(సాయాం)నికి చేయూత..!!

- జిల్లాలో 1,302 గోకులం షెడ్లను రూ.29.29 కోట్లతో నిర్మించాం
- ఒక్కో షెడ్డుకు రూ.2.30 లక్షలతో..గోరంట్ల మండలంలో 44 షెడ్ల నిర్మాణం
- గోరంట్ల మండలం తిప్పరాసుపల్లి గ్రామంలో గోకులం షెడ్డును ప్రారంభించిన మంత్రి సవితమ్మ
- మంత్రి ప్రోగ్రాంకు జనసేన నేతలు డుమ్మా..కూటమి అంటారు పిలుపులు ఉండవు



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

**గోరంట్ల, జనవరి 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మారుమూల గ్రామం నుండి పట్టణం వరకు ఒకే తరహా అభివృద్ధి జరగాలని ప్రధానంగా పల్లెల్లో అన్ని మౌళిక సదుపాయాలు ప్రజలకు కల్పించాలన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లక్ష్యానికి కూటమి ప్రభుత్వం అభివృద్ధితో నాంది పలికిందని రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గోకులాల ఏర్పాటుతో వ్యవసాయానికి సాయంగా వుంటుందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గోరంట్ల మండలం తిప్పరాసుపల్లి గ్రామంలో రైతు లక్ష్మీబాయికి చెందిన గోకులం షెడ్డును మంత్రి సవితమ్మ ప్రారంభించారు. మండల పర్యటనలో భాగంగా ఆదివారం మంత్రి సవితమ్మ తిప్పరాసుపల్లి గ్రామానికి చేరుకోగానే స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాస్‌నాయక్ పెద్దఎత్తున బాణసంచా పేల్చుతూ గజమాలతో మంత్రిని ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక రైతు లక్ష్మీబాయి, శంకర్‌నాయక్ దంపతులకు 2.30 లక్షలతో మంజూరైన గోకులం షెడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ఆ షెడ్డును మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 10వతేదీ నుండి 12వతేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్‌జిఎస్ పథకంలో ఒక్కో యూనిట్ విలువ 2.30 లక్షలతో మంజూరైన గోకులం షెడ్లను ప్రారంభించామని రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలన్నదే గోకులాల పథకం ఉద్ధేశ్యమన్నారు. గత వైకాపా ప్రభుత్వం స్కాముల్లో రికార్డులు సృష్టిస్తే కూటమి ప్రభుత్వం పల్లెపండుగ, గోకులాలు, ఫించన్ల పెంపు, సకాలంలో జీతాలివ్వడం అభివృద్ధి పనులతో రికార్డు సాధిస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,325 గ్రామసభలను నిర్వహించామని, 4,500 కోట్లతో పనులకు అనుమతి తీసుకుని 23,588 గోకులాలు, 3,500 కిలోమీటర్ల సిసి రోడ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 23,588 గోకులం షెడ్లను 514 కోట్లతో, సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 1,302 గోకులం షెడ్లకు గాను 29.29 కోట్ల రూపాయలు, అదేవిధంగా పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా 209 గోకులం షెడ్లకు గాను 4.68 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వెలుగు ఏటిఎం నాగవేణి ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏపిఓ వరప్రసాద్, గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు వీర మహిళ కావేరి, మండల సీనియర్ టిడిపి నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణచౌదరి, మాజీ సర్పంచు నరేష్, తిప్పరాసుపల్లి గ్రామ టిడిపి నాయకులు శ్రీనివాస్‌నాయక్, పచ్చ అశోక్, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, రాజారెడ్డి, బొట్టు శ్రీనివాసులు, వడల చంద్రశేఖర్‌రెడ్డి, జెకె జగన్మోహన్, ఈశ్వర్‌రెడ్డి, బూదిలి బ్రహ్మాచారి, కుమార్, బాలాజీ, రవిమోహన్, నాగభూషణ, వృషభ, చాంద్‌బాష, నాగభూషణరెడ్డి, శీనప్పల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి ప్రోగ్రాంకు జనసేన నేతలు దూరం :**

రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి కార్యక్రమాలకు గోరంట్ల మండల జనసేన నాయకులు దూరమవుతున్నట్లు సమాచారం. ఆదివారం గోరంట్ల మండలంలోని తిప్పరాసుపల్లి గ్రామంలో జరిగిన గోకులం షెడ్ల ప్రారంభోత్సవానికి మంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో ఉన్నప్పటికి కూటమి నేతలందరూ సమానమని ప్రసంగాలు ఇస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో ఆచరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జనసేన నాయకులకు పిలుపు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తద్వారా ప్రజల్లో అవమానానికి గురవుతున్నామని గోరంట్ల మండల జనసేన అధ్యక్షులు సంతోష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



మంత్రిని సన్మానిస్తున్న ఎంపిడిఓ

# ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త**

ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఆయన ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు సం క్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైనదని మూడు రోజులపాటు నిర్వహించుకునే ఈ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభమవుతుందని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతిని పండుగను మొదటిరోజు భోగి మంటలతో, రెండవరోజు సం క్రాంతికి పొంగలి, పిండి వంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, కనుమ పండుగరోజు ఇంట్లో గోవులు, పశువులను అందంగా అలంకరించి పూజలు నిర్వహించు కోవడం సాంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. పండుగను సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు.

# మిని గోకులం షెడ్లు.. హెడెన్ సిటీ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్



మిని గోకుళం షెడ్డును ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



పశువులకు దాణా ఇస్తున్న జిల్లా కలెక్టర్

**బెలుగుప్ప, జనవరి 12 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో అంకంపల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర ఉపాధి హామీ పథకంపై మినీ గోకుళం షెడ్లను, ఐడెన్సిటీ ప్లాటేషన్ ప్రారంభోత్సవం నిర్వహించారు. మినీ గోకుళం షెడ్లు, ఆ గ్రామానికి చెందిన మదన్‌మోహన్, భాస్కర్‌కు మహాత్మాగాంధీ ఉపాధి పనుల కింద ఒక యూనిట్ ధర 2.30 లక్షల వ్యయంతో నిర్మించారన్నారు. 10 శాతం ఉపాది పనులతో నిర్మించినట్లు తెలిపారు. అందులో భాగంగా మినీ గోకుళం షెడ్ల వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు మినీ గోకుళం షెడ్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తామని రైతుకలు తెలియజేశారు. అందులో భాగంగా పాఠశాల ఆవరణంలో 9.25 లక్షలు ఐడెన్ సిటీ ప్లాంటేషన్ ప్రారంభోత్సవం చేశారు. ఆవరణంలో అధికారులతో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. కరువు ఉపాధిహామీ పనులు వేసవి కాలంలో అనంతపురం జిల్లాను అగ్రస్తానంలో నిలపాలని అధికారులకు సూచించారు. అనంతరం ఈ మినీ గోకుళం షెడ్లు నిర్మించిన నీటి యాజమాన్యాన్ని, అధికారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమత, సర్పంచు రుద్రానంద, ఎంపిటిసి ప్రభావతి, పిడి సలీమ్‌బాషా, పశువర్ధక జెడి వెంకట స్వామి, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసగుప్తా, తహశీల్దారు షర్మిల, మండల అధికారి లక్ష్మీనారాయణ, మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఏపిఓ సూర్యప్రకాష్, మురళీకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు, మాజీ ఎంపిపి పురుషోత్తం నాయుడు, చౌదరి, రాధకృష్ణ, రామ్మోహన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నేనింతే..నా తీరింతే..!!!

- విద్యుత్‌శాఖలో ఓ ఏఇ తీరుపై విమర్శల వెల్లువ
- ప్రశ్నించిన ఉన్నతాధికారిపై దిక్కార స్వరం




**గుంతకల్లు, జనవరి 12 ప్రభాతవార్త**

విద్యుత్‌శాఖలోని డి1 సెక్షన్‌లో పనిచేస్తున్న ఏఇ రవిచంద్ర "నేనింతే..నా తీరింతే" అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన తీరుతో పలువురు వినియోగదారులు విసుగుచెందుతున్నారు. ముందస్తు సమాచారం లేకుండా మీటర్లను తొలగించడమే కాకుండా ఇదేమిటని ప్రశ్నించిన ఉన్నతాధికారిపైనే దిక్కార స్వరంవినిపించినట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణ శివారులోని గుత్తిరోడ్డు పిడబ్ల్యుడి కార్యాలయం వద్ద ఓ మహిళ చిన్నపాటి హోటల్‌ను నిర్వహిస్తోంది. తెలియక ఇంటికి వున్న మీటర్‌ను హోటల్‌కు ఏర్పాటు చేసుకుంది. అయితే ముందస్తు సమాచారం లేకుండా ఏఇ నిర్లాక్షిణ్యంగా మీటర్‌ను తొలగించాడని సదరు మహిళ వాపోయింది. డబ్బులు చెల్లిస్తానని తొలగించిన తన మీటర్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని ఏడిఇకు వ్రాతపూర్వంగా ఫిర్యాదు చేసింది. అలాగే మరో వినియోగదారునికి సంబంధించిన మీటర్‌ను కూడా ఇదే తరహాలో తొలగించినట్లు తెలుస్తోంది. దీంతో ఆ బాధితుడు ఓ టిడిపి నాయకున్ని ఆశ్రయించాడు. విషయాన్ని తెలుసుకుందామని ఆయన ఏఇతో మాట్లాడడానికి ఫోన్‌లో ప్రయత్నించగా సమాధానం లేకపోవడంతో ఏడిఇ నాగేంద్రకు ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులు ఫోన్లు చేస్తే కూడా ఏఇ సమాధానం చెప్పకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయనపై శాఖాపరరమైన చర్యలు తీసుకోవాలని ఆ నాయకుడు కోరినట్లు తెలిసింది. తాము కూడా ఆయనపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా పట్టణ శివారులోని ఎస్టేట్ ప్రాంతంలో సామాన్ల స్టాక్ పాయింట్‌కు మీటరు ఏర్పాటు చేయాలని మరో నాయకుడు అనుమతి కోరారు. ఏఇ చెప్పిన నిబంధనల ప్రకారం చలానాలు కట్టారు. మీటరు ఏర్పాటు చేసినట్లే చేసి పలు కారణాలతో రెండు రోజులు గడవక ముందే తొలగించారు. నన్నే ఇలా అవమానిస్తే సాధారణ వినియోగదారుల పరిస్థితి ఏంటని ఆ నాయకుడు ప్రశ్నించారు. మీటరును ఎందుకు తొలగించారని అడిగితే తిరిగి ఆయనపైనే దురుసుగా మాట్లాడడమే కాకుండా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నాడంటూ ఆయన వాపోయాడు. ఈ విషయంపై కూడా ఏడిఇకి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలో ఏ అధికారి ఇలా వ్యవహరించలేదని ఆయనపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఇదిలా వుండగా ఓ లైన్‌మెన్‌ను అడ్డుపెట్టుకొని గతంలో ఆ ఏఇ ఎస్టిమేషన్ల విషయంలో కూడా చేతివాటం ప్రదర్శించేవాడని పలు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఏడిఇగా నాగేంద్ర బాధ్యతలు చేపట్టిన తరువాత వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ వస్తున్నట్లు తెలిసింది. వినియోగదారులను ఇబ్బంది పెడుతూ ఒంటెద్దు పోకడలకు పోతున్న ఏఇపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు...

- ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటా...! - మంత్రి సత్యకుమార్ యువతకు భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్

**ధర్మవరం రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**

ప్రపంచంలోనే యువకుల జనాభా అత్యధికంగా ఉన్న దేశం భారతదేశం అని, నేటి యువత దేశ భావి భారత నిర్మాతలని ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రిగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారత ఆహార్యాన్ని, ఔన్నత్యాన్ని చాటి చెప్పి, అంతర్జాతీయ స్థాయిలో సనాతన ధర్మాన్ని పరిచయం చేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తితో నియోజకవర్గ యువత దేశ స్థాయిలో రాణించాలని లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వారితో నియోజకవర్గ నిరుద్యోగ యువతకు సివిల్స్ నందు ఉచిత శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. అలాగే నన్ను అక్కున చేర్చుకుని ముందుకు నడిపిస్తున్న నియోజకవర్గ యువతీయువకులకు ఒక అన్నగా నేనున్నాను అనే భరోసా కల్పిస్తూ గత వారం రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున 99 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగిందని, దాదాపుగా 1800 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని,1000 మందికి పైగా రెండవ దశకు అర్హత సాధించారని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సందర్భంలోనైనా మీకు అండగా మీ అన్న సత్యకుమార్ యాదవ్ ఉన్నాడనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులు అంబటీ సతీష్, జింకా చంద్రశేఖర్,సాకే ఓబులేష్,మంత్రి కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనంని విమర్శించే స్థాయి రోజాకు లేదు

- దర్శనం టోకన్లు అమ్ముకుని బెంజుకారు కొన్నావ్..- జెసి ప్రభాకర్‌రెడ్డి విమర్శ



**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదని మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో బోటు ప్రమాదం జరిగితే కనీసం అక్కడికి వెళ్లి పరామర్శించ లేదని, అన్నమయ్య ప్రాజెక్టు దుర్ఘటనలో 33 మంది చనిపోయారని, ఆ రోజు కూడా అక్కడికి వెళ్లలేదని విమర్శించారు. అదే విధంగా ఎల్‌జి పాలిమర్స్ ఘటన రుయా ఆసుపత్రి ఘటన వంటివి చాలానే ఉన్నాయని, ఆ సంఘటనలో స్పందించని జగన్, నేడు ఒక పెయిడ్ ఔట్ అవుతున్నావని విమర్శించారు. జగన్ అండ్ కో.. రాబంధుల కంటే ఘోరంగా తయారయ్యారని ఆరోపించారు. మాజీ మంత్రి రోజా టిటిడిలో టోకన్లు అమ్ముకుని బెంజుకారు కొన్నారని, దర్శనానికి వెళ్లి ప్రతిసారి వందల మందిని తీసుకెళ్లావని, నీ చరిత్ర మాట్లాడితే బాగుండదని, నోరు తగ్గించుకుంటే భాగుంటుందని ఆయన సూచించారు. చంద్రబాబు వల్లే రోజా రాజకీయాల్లోకి వచ్చారని, గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు మంచి తనం వల్లే నేడు వైసీపీనేతలు రెచ్చి పోతున్నారన్నారు. గతంలో లోకేష్ పాదయాత్రలో మైక్ కూడా లేకుండా చేసిన సంగతి మర్చి పోయారా అని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్లు తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు.

ఏపీయూడబ్ల్యూజే విస్తృతస్థాయి సదస్సుకు
నా సహకారం పూర్తిగా ఉంటుంది
మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ
హిందూపురం రాజకీయ చరిత్రలో జెవిఎస్ చెరగని ముద్ర
4

గ్రామీణాభివృద్ధికి కలిసి శ్రమిద్దాం : ప్రభుత్వ విప్ కాలవ
లైనింగ్ పనులతో రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం
4

## నేరాల నియంత్రణే లక్ష్యం

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్పీ



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్పీ

**హిందూపురం టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

నేరాల నియంత్రనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పోలీస్ అధికారులను ఆదేశించారు ఆదివారం హిందూపురం పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం రౌడీషీటర్లకు పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు నేరస్తుల కదిలికలపై పోలీసుల నిఘ నిరంతరం ఉంటుందని ఇలాంటి గొడవలకు వెళ్లిన సమస్యలు సృష్టించిన ప్రేరేపించిన గొడవలకు కారణమైన చర్యలు తప్పమన్నారు ప్రజా జీవనానికి శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మీ ప్రవర్తనలో మార్పు రావాలని సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పి సూచించారు అనంతరం తూముకుంట చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు సూచించారు హిందూపురం ప్రశాంతమైన వాతావరణంలో ఉండేలా పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐలు రాజగోపాల్ నాయుడు ఆంజనేయులు జనార్ధన్ కరీం సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



విద్యార్థులు గురువులతో కలిసి దిగిన ఫోటో

**బెలుగుప్ప, జనవరి 12 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం 1998-99కి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థులు 20 సంవత్సరాలు కలయిక వల్ల పాఠశాలలో చిన్నచిన్న ఆనాటి స్మృతులను తలుచుకున్నారు. గురువులను శాలువాతో సన్మానించి మెమెంటోలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఉన్నత పాఠశాలకు 30వేలు, ప్రాథమిక పాఠశాలకు 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిదానందప్ప, వెంకటరామయ్య, వెంకటరమణ, రామకోటేశ్వరరావు, రామిరెడ్డి, గోవిందప్ప, వెంకటేషులు, రామకోటేశ్వరరావు, విద్యార్థులు హరి ప్రసాద్, హనుమంతనాయక్, వెంకటరెడ్డి, హేమనాథ్, ప్రసాద్, రామ్మోహన్‌చౌదరి, సత్యనారాయణ, రామునాయక్, చంద్రకళ, శివగంగ, ఫిరోజ్, రామునాయక్, మండల విద్యాధికారి మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం మహాభాగ్యం

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**అమరాపురం జనవరి 12 ప్రభాతవార్త**



ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ

మండల పరిధిలో కేశివరం ప్రాథమిక పాఠశాల ఆవరణ నందు ఆదివారం జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలను నిర్వహించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శివరం పంచాయతీకి చెందిన డాక్టర్ ధనుంజయ సేవలను కొనియాడారు. జనసేన పార్టీ నాయకులు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల నిరుపేదలకు ఆరోగ్య సేవలను కల్పించడం భాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, జనసేన పార్టీ సమన్వయకర్త నరసింహమూర్తి, జనసేన జిల్లా కార్యదర్శి ఆనంద కృష్ణ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, జనసేన మండల యూత్ అధ్యక్షుడు శివకుమార్ ,టిడిపి పంచాయతీ కన్వీనర్ ప్రభాకర్ ,టిడిపి ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు ఈరన్న, మల్లికార్జునప్ప, చెరువు సంఘం ప్రెసిడెంట్ ఈర మల్లప్ప , తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ సంతోష్ ,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చన్నప్ప, డీలర్లు రమేష్ ,నరేష్ ,ఈశ్వరప్ప, పేలుబండ రామన్న, టీచర్ గోవిందప్ప, నరసింహమూర్తి ,దయానంద్ ,గిరీష్, కెంకెర తమ్మరాయప్ప ప్రకాష్,,జనసేన పార్టీ నాయకులు కాంతరాజు ధనుంజయ, పవన్, రమేష్,ప్రకాష్,నటరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పుట్టిన గడ్డకు డాక్టర్ ధనుంజయ మండల వ్యాప్తంగా కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేసి ప్రజలకు వైద్య సేవలను కల్పించాలని ఆయన కోరారు. అనంతరం డాక్టర్లను మరియు ముఖ్య అతిథులను జనసేన మరియు కూటమి నాయకులు సన్మానం చేశారు.

## వివేకానంద సుక్తులే స్ఫూర్తి

**హిందూపురం టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**




సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రప్ప

స్వామి వివేకానంద సూక్తులు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని బాలాజీ కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రప్ప అన్నారు స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా కళాశాలలో యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తేజంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటూ విజయాలు సాధించగలుగుతామని విద్యార్థులు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరూ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రియాంక, శ్వేత అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సందడిగా జరుపుకోవాలి

**పుట్టపర్తి (కల్చరల్), జనవరి 12, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో పండుగను సందడిగా జరుపుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ, ప్రజలు, పోలీస్ కుటుంబాలు మరియు మీడియా సోదరులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ అందరిలో ఆనందాలు నింపాలని ఇంటిల్లిపాది ఈ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమలను జిల్లా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ చేపట్టిన కాఫీ విత్ వైసీపీ లీడర్స్‌కు అనూహ్య స్పందన..



ఉషశ్రీ చరణ్ కు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

**పెనుకొండ జనవరి 12 ప్రభాతవార్త**

మాజీ మంత్రివర్యులు శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ చేపట్టిన కాఫీ విత్ వైసీపీ లీడర్స్ కార్యక్రమం కు నియోజకవర్గంలో అనూహ్యస్పందన లభిస్తున్నది ఆదివారం మండల పరిధిలోని కురుబవాండ్లపల్లిలో చేపట్టినకార్యక్రమానికి ప్రజలు ఆమెకు నీరాజనాలు పట్టారు. భారీగా మంచు కురుస్తూ ఒళ్ళు గగ్గుర్పడే చలిలో ఉదయం ఆరు గంటలకే గ్రామంలో ఉత్సాహంగా వీధి వీధి తిరుగుతూ ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ ఆమె ప్రజలను విశేషంగా ఆకర్షించింది. వైసీపీ నాయకులతో కలిసి కాఫీ రా త్రాగారూ. తదనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు తెలుగుదేశం నాయకులు వైసిపి కార్యకర్తలపై చేస్తున్న దౌర్జన్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఆరు నెలలలోతెలుగుదేశం పాలన చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రజలు దేశం పాలనలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు తెలుగుదేశం నాయకులు దౌర్జన్యాలు కు అడ్డు అదుపు లేకుండా పోయిందని వివరించారు కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు చెన్నకేశవులు ఉప సర్పంచ్ రామాంజనేయులు సుధాకర్ రెడ్డి జయశంకర్ రెడ్డి సల్ల సూర్య ప్రకాశ్ రెడ్డి నరసింహులు నాగరాజు అశోక్ మల్లికార్జున గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ సన్మానం



జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్‌ను సన్మానించిన దృశ్యం

**మడకశిర టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు వైకాపా పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకమైన రొళ్ల మండలానికి చెందిన మాజీ మంత్రి హెచ్బీ నర్సే గౌడ్ తనయుడు డాక్టర్ శివప్రసాద్ కు ఆదివారం ఆయన స్వగ్రామం హనుమంతన పల్లిలో స్థానిక వైకాపా కార్యకర్తలు, పూలహారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ: వైసిపి పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తానని పేర్కొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా డిఎల్ యంజారేగౌడ్

**గుడిబండ జనవరి 12 ప్రభాతవార్త**



గుడిబండ మండల వైకాపా అధ్యక్షుడిగా డిఎల్ యంజారేగౌడ్ వరుసగా రెండవసారి నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్,మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మండల వైకాపా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## బాలకృష్ణ అభిమానుల సందడి

**గుడిబండ జనవరి 12 ప్రభాతవార్త**



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

బాలకృష్ణ నటించిన డాకు మహారాజు చిత్రం విడుదలైన సందర్భంగా బాలకృష్ణ అభిమానుల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తమాచారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి బాలక్రిష్ణ నటించిన డాకు మహారాజు చిత్రం విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాలక్రిష్ణ అభిమానుల సంఘం ఉపాధ్యక్షుడు సార్వటయ్య, తెదేపా జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, లోకేష్, హనుమంతు, నాగరాజు, రామాంజప్ప, నాగేంద్రప్ప తదితర బాలక్రిష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## వలసలో గోకులం షెడ్ల ప్రారంభోత్సవం


**అమరాపురం జనవరి 12 ప్రభాతవార్త**



గోకులం షెడ్డు ప్రారంభోత్సవ దృశ్యం

మండల పరిధిలోని వలస గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. వలస గ్రామంలో రత్నమ్మ అనే మహిళ రైతు1.80 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డు స్థానిక నాయకులు అధికారుల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఒ జగదీష్, మండల కన్వీనర్ గణేష్, మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ డీలర్ రాధాకృష్ణ టిడిపి నాయకులు నిరంజన్ చెరువు సంఘం ప్రెసిడెంట్ తిప్పే స్వామి తదితర నాయకులతోపాటు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ గంగప్ప, హనుమంతరాయ, ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం రైతుల కోసం జీవాదులకు రక్షణ కల్పించాలని ఉద్దేశంతోనే గోకులం షెడ్లను నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం



గోకులంషెడ్ ను ప్రారంభిస్తున్న తెలుగుదేశం నాయకులు

**పెనుకొండ జనవరి 12 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు అన్నారు ఆదివారం మండలంలోని కొండంపల్లి గ్రామంలో గోకులం షెడ్డును ప్రారంభించి మాట్లాడారు గోవుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీగా రెండు లక్షల 30 వేల రూపాయలు అందించిందన్నారు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఏపీవో జయమ్మ రాంపురం సర్పంచ్ కె శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు సిద్ధయ్య లు పాల్గొన్నారు

## ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటించాలి

-వైఎస్ఆర్‌టిఎ డిమాండ్

**పుట్టపర్తి, జనవరి 12, ప్రభాతవార్త**



వైఎస్ఆర్‌టిఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, ఇంద్రప్రసాద్

కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల అయినప్పటికీ ఉద్యోగుల సమస్యలపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేసే ప్రయత్నం ఇంతవరకు జరగలేదదని ఇప్పటికైన వెంటనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలని వైఎస్ఆర్‌టి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పి.వి.రమణారెడ్డి, ఎం.ఇంద్ర ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. నిన్నటి ఆర్థిక మంత్రి ప్రకటన ఉద్యోగులు ఆశలపై నీళ్ల చల్లిందని,సంక్రాంతికి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలలో 1300 కోట్ల రూపాయలు చెల్లిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇందులో విచిత్రంగా ఉద్యోగుల జీతం నుంచి నెల నెలా ఆదాయ పన్ను కోసం మినహాయించుకున్న 265 కోట్ల రూపాయలను ఇపుడు పన్నుగా చెల్లిస్తూ దానిని ఉద్యోగుల కోసం చేస్తున్న చెల్లింపుగా చెప్పడం జరుగుతోందన్నారు. టిడిఎస్ 265 కోట్ల రూపాయలు మినహాయిస్తే ఉద్యోగులకు నికరంగా చెల్లించేది కేవల 1000 కోట్ల రూపాయలు మాత్రమేనన్నారు. ప్రభుత్వం ఆర్థిక శాఖ పై జూలైలో విడుదల చేసిన శ్వేత పత్రం ప్రకారం ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు 21,980 కోట్ల రూపాయలు. ఈ ఆరు నెలల కాలంలో కొత్త జిపిఎఫ్ బిల్లులు, సిపిఎస్ కాంట్రిబ్యూషన్, ఎపిజిఎల్ఐ తదితర బిల్లులు కలుపుకుంటే మొత్తం సుమారుగా 25 నుంచి 26 వేల కోట్ల రూపాయలు ఉంటుంన్నారు.ఉద్యోగులకు రావాల్సిన దానిలో 5 శాతం కూడా చెల్లించకుండా, అదే సంక్రాంతికి పెద్ద కానుక అని ఉద్యోగులను మభ్యపెట్టాలనుకోవడం సరికాదన్నారు. 2019లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి క్యాబినెట్ లోనే ఉద్యోగులకు 27% ఐఆర్ మంజూరు చేసి 2019 జులై 1 నుంచే చెల్లించిందని, ఇప్పుడు కూడా ప్రభుత్వం అలాగే ఇస్తుందని ఆశతో ఉద్యోగులు ప్రతి క్యాబినెట్ కు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం కనీసం సంక్రాంతికి కూడా ఐఆర్ ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి ఎంతో మద్దతు ఇచ్చారని, అలాంటి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సముచితం కాదన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలపై చర్చించి కనీసం వాయిదాల పద్ధతిలో అయినా చెల్లించేలా ఒక ప్రణాళిక రూపొందించాలని, అలాగే రాజీనామా చేసిన సిఆర్‌సి కమిషనర్ స్థానంలో కొత్త కమిషనర్‌ను నియమించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**రొద్దం జనవరి 12 ప్రభాతవార్త**

చేయి చేయి కలుపుతూ మిత్రులంతా ఒకరికొకరు బాసటగా నిలుస్తూ ఆర్థికంగా విద్యాపరంగా వైద్య పరంగా పరస్పర మిత్రుల సహాయ సహకారాలతో మెరుగైన మిత్ర బృందాన్ని ఏర్పాటు చేసుకుందామంటూ 95-96 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు మండల కేంద్రమైన రొద్దం పెన్నా నది ఒడ్డున ప్రసిద్ధిగాంచిన రుద్రపాద ఆలయ సమీపంలో మిత్ర బృందం ఒకే వేదికపై కలవడం జరిగింది ఈ సందర్భంగా ఉదయం నుండి స్నేహితులంతా కలిసి ఆటలు పాటలు పద్యాలు వివిధ రకాల సంస్క ృతిక కార్యక్రమాలను ఆనందోత్సాహంతో ఆహ్లాదకరంగా నిర్వహించుకోవడం జరిగింది మిత్రులందరికీ ఐక్యతతో పేద ధనిక అనే తేడా లేకుండా పేద మిత్రులను చేయి చేయి కలిపి ఆదుకుందామని మిత్రబృందాల కుటుంబాలలో భాగస్వాములై ఆర్థిక స్థితిగతులను విద్యా వైద్య పరంగా అండదండలు అందిస్తూ బాసటగా నిలుద్దామని ఏకాభిప్రాయం చేసుకోవడం జరిగింది ఒక కుటుంబం లాగా కష్టసుఖాలను తెలుసుకొని మిత్ర బృందం కలుసుకోవడానికి భగవంతుడు కల్పించిన గొప్ప అవకాశం అని ఆనందం వ్యక్తపరిచారు ఆనాటి జ్ఞాపకాలను పదేపదే గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గోకుల్ మహేష్ నాగరాజు రెడ్డి రమేష్ సి రామాంజనేయులు నారాయణ రామ్మోహన్ నారాయణరెడ్డి బాలాజీ దేవరాజ్ నాగరాజ్ రేవన రఫీక్ రమణ మల్లికార్జున నారాయణ శ్రీధర్ రమేష్ రెడ్డి మల్లికార్జున నాగభూషణ రవి మోహన్ కొండయ్య రాధా దీప్తి సనం రామాంజనమ్మ సుబ్బరింతాజ్ లు పాల్గొన్నారు

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి కన్వీనర్

**బత్తలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**



భాస్కర్‌ను సన్మానిస్తున్న మంత్రి సత్యకుమార్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బిజెపి మండల మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప,నూతన కన్వీనర్ ఆకులేటి భాస్కర్, ముసుగు రామచంద్ర తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమించిన బిజెపి మండల కమిటీలలో భాగంగా బత్తలపల్లి బిజెపి మండల కన్వీనర్ గా మండలంలోని అప్పరాచెరువు గ్రామానికి చెందిన ఆకులేటి భాస్కర్ ను ఎంపిక చేసిన విషయము తెలిసిందే. నూతన కన్వీనర్ ఆకులేటి భాస్కర్ మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి పాటుపడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు.

## కంచికుంటలో తీరిన తాగునీటి సమస్య



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

**రామగిరి, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలో రామగిరి పంచాయితీలోని అతికు గ్రామమైన కంచికుంటలో తాగునీటి సమస్య పూర్తిగా తీరింది. ఆదివారం కంచికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఎన్నికలలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇచ్చిన హామీ మేరకు కంటి కుంట గ్రామంలో తాగునీటి బోరు వేయించి కొళాయిలు ఏర్పాటు చేయించారు. గతంలో ప్రభుత్వం వేయించిన తాగునీటి బోరు నుంచి నీరు సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆ సమస్య లేకుండా ప్రస్తుతం నీరు సంవృద్ధిగా అందుతోంది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తినాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటి మద్ది రంగయ్య, మాజీ ఎంపిపి పరందామయాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత శ్రీధర్‌నాయుడు, నాయకులు మాధాపురం శంకర, మాజీ సర్పంచు శ్రీనివాసులు, శివకుమార్, క్రాంతి, కంచికుంట దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం కారు ఢీ

- ఇద్దరికి తీవ్రగాయాలు - మహిళ పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన ప్రశాంత్ ←

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తేజస్విణి →



**బత్తలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై మండల పరిధిలోని తంబాపురం క్రాస్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఓ మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన తేజస్విణి బత్తలపల్లి మండలం డి. చెర్లోపల్లి గ్రామంలోని తమ ఇందువుల ఇంటికి వెలుతోంది. బత్తలపల్లిలో బస్సు దిగిన ఆమెను గ్రామానికి చెందిన సమీప బంధువు అయిన ప్రశాంత్ ఆమెను ద్విచక్రవాహనంలో ఎక్కించుకొని వెలుతున్నాడు. ఇదే సమయంలో అప్పరాచెరువు నుండి తంభాపురంకు కారు వెలుతోంది. కారు ఉన్నఫలంగా రోడ్డు మీదకు రావడంతో ద్విచక్రవాహనం ఆదుపు చేయలేక కారును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెలుతున్న ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు క్షతగాత్రులను ఆర్థిటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. వీరిలో తేజస్విణి పరిస్థితి విషమంగా ఉన్నట్లు బందువులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదవివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ మాజీ డీలర్ కుటుంబాన్ని పరామర్శించిన

## పల్లె రఘునాథ్‌రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**బుక్కపట్నం జనవరి12 ప్రభావతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పాముదుర్తి గ్రామం లో మృతి చెందిన టీడీపీ కార్యకర్త మాజీ స్టోర్ డీలర్ లక్ష్మి నారాయణ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. మృతుడు లక్ష్మి నారాయణ భౌతికకాయా నికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడు కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లక్ష్మీనారాయణ లేని లోటు ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని వారు పేర్కొన్నారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధురరెడ్డి వెంట మండల టీడీపీ కన్వీనర్ మల్లి రెడ్డి ,పాముదుర్తి సర్పంచ్ సంగా.కృష్ణమూర్తి,ప్రసాద్ ,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాముదుర్తి లో టీడీపీ నాయకులతో కలసి వాల్మీకి విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు.

## వేమన జయంతిని విజయవంతం చేద్దాంన



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సంఘం నాయకులు

**లేపాక్షి, జనవరి 12 ప్రభాతవార్త**

వేమన జయంతిని విజయవంతం చేద్దామని రెడ్డి జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. లేపాక్షిలోని జెఏసి కార్యాలయంలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా రెడ్డి జెఏసి గౌరవాధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ మండల అధ్యక్షులు అంజనరెడ్డి, సత్యసాయి జిల్లా రెడ్డి జెఏసి అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డిలు మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ఈ నెల 19వతేదీన నిర్వహించనున్న వేమన జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూలేని విధంగా అంగరంగ వైభవంగా వేమన జయంతిని నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పరమేష్‌రెడ్డి, గంగిరెడ్డి, నరసింహారెడ్డి, దత్తురెడ్డి, భాస్కర్‌రెడ్డి,తిప్పారెడ్డి, చరణ్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి,ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

**పుట్టపర్తి టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

నేటి నుండి పట్టణంలోని శిల్పారామంలో మూడురోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఏవో రమేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం భోగి సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సహకారంతో మహిళలకు ముగ్గురు పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిభ చూపిన మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. 14 మంగళవారం సంక్రాంతి సందర్భంగా స్థానిక బిల్డర్లు ప్రదీప్, రమేష్ సహకారంతో జబర్దస్త్ కళాకారులు గల్లీ బాయ్ రియాజ్, రాజమోళి, శాంతి స్వరూప్ లతో కామెడీ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 వరకు నిర్వహించడంతోపాటు పులివెందుల రాజా డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి భరతనాట్యం డీజే నృత్యాలు జరుగుతాయన్నారు. 15న బుధవారం కనుమ సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వినాయక డాన్స్ అకాడమీ ధర్మవరం వారిచే నృత్యాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సాంగ్స్ వివిధ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పాల్గొంటారన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యువతకి ఆదర్శం వివేకనంద

స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బిజెపి నాయకులు



**హిందూపురం టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

స్వామి వివేకానంద ను నేటి యువకులు ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని హిందూపురం పట్టణ బిజెపి అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అన్నారు స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయసులోనే అపర జ్ఞానిగా వివేకానందుడు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి, మేడికుర్తి హరి, రమణమూర్తి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, శివప్ప నగేష్ ఆదిమూర్తి హరి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

03ATP12_03ATP12.qxd 12-01-2025 PM 11:56 Page 1



## 3వ రోడ్డు షిరిడి సాయి మందిర ప్రాంగణంలో ముగ్గుల పోటీ



మాట్లాడుతున్న దృశ్యం



ముగ్గులు వేస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 12 ,ప్రభాతవార్త: సంక్రాతి పండుగ సందర్భంగా అనంతపురం 3వ రోడ్డులోని శ్రీ షిరిడి సాయి మందిర ప్రాంగ ణంలో ఆదివారం ముగ్గుల పోటి శ్రీ షిరిడి సాయి సేవా సమితి మరియు పొత్తురు దినేష్ చౌదరి,చందన్ కుమార్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చబడినది.ఈ పోటిలో ఆధిక సంఖ్యలో స్రీలు పాల్గొన్నరు. మొదటి బహు మతి పి.స్వాతికి టి.వీ,రెండవ బహుమతి బి.మహేశ్వరికి మిక్సీ, మూడవ బహుమతి సోనియాకి ఎలక్ట్రిక్ కుక్కర్ అందజేయడం జరిగింది. పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను ప్రాధానం చేశారు.ఈ కార్యక్రమునకు న్యాయ నిర్ణేతలుగా మాసినేని లక్ష్మిదేవి ,తెలుగు ప్రొఫెసర్ యమునా రాణి, అధ్యాపకులు జానకమ్మ, యశోదమ్మలు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వైకుంఠం జయచంద్ర చౌదరి,అధ్యక్షులు గంగన లక్ష్మిరెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

## వివేకానంద జీవితం యువతకు మార్గదర్శం



మాట్లాడుతున్న డిడిఓ శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జీవితం యువతకు మార్గదర్శమని మాజీ ఏపిఎస్‌ఆర్‌టిసి గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ తెలిపారు. కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, రూడ్ సెట్ సంయుక్త ఆధ్వర్యం లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను రూడ్ సెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ఏఎం ఎస్‌ఆర్టిసి మాజీ అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులు రమేష పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇసుక కండరాలు ఉక్కు నరాలు కలిగిన వంద మంది యువతను ఇస్తే దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు తీసుకువస్తానని తెలియజేసిన స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని ఆయన చూపిన మార్గంలో యు వత నడిచి తమ లక్ష్యాలను చేరుకోవాలనిన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో యువ జన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్, రూడ్ సెట్ రిసోర్స్ పర్సన్ ఉషారాణి, యంగ్ లీడర్ శ్రీవిద్య, నెహ్రూ యువ కేంద్ర కార్యాలయ సిబ్బంది సాయినాథ్, జాతీయ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు




స్వామి వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభతవార్త

స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా య సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద ఘనంగా నిర్వహించారు. వివేకా నంద ఆశయాలను కొనసాగించే దిశగా సంఘం ముందుకు పోతు ందని విద్యార్థి దశ నుంచి పిల్లల కు నైతిక విలువలు, దేశ భక్తి, పెద్దలపట్ల గౌరవం పెంపొ ందించే దిశగా ఉపాధ్యాయులు కొంతమేర సమయం కేటా యించి బోధన చేయాలని కనుమరు గవుతున్న సంస్కృతి, సాంప్రదా యాలను కాపాడే దిశగా సంఘం అడుగులు వేస్తుందని సంఘ నాయకులు తెలప డం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహ్యా దారులు వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్దన్, పిఎస్పీ నాయుడు, ఉమాదేవి హెచ్ఎం, జిల్లాకార్య దర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదరాజులు, చిక్కిరప్ప, ఉపాధ్యా యులు తిప్పేస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మెడికల్ షాపులకు ధరఖాస్తు చేసుకోండి - ఎంపిడిఓ



ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, జనవరి 12 ప్రభాతవార్త

2024న25 ఆర్థిక సంవత్సరానికి జనరిక్ మెడికల్ షాపుల కోసం పామిడి మండలంలోని అర్హులైన బిసి, ఈబిసి కులాలకు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ తేజోష్ణ నేడొక ప్రకటనలో తెలిపారు. జనరిక్ మెడి కల్ షాపు లు రెండు యూనిట్లు (బిసి 1, ఈబిసి 1) స్వ యం ఉపాధి (బిసి 42, ఈబిసి 4) టార్గెట్లు కేటాయించాని ఆసక్తి కలిగిన బిసి, ఈబిసి లబ్దిదా రులు ఏపిఓబిఎంఎంఎస్ పోర్టల్‌లో ఈనెల 16వ తేదిలోపు ధరఖాస్తు చేసుకో వాలన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు 21 నుండి 60 సంవత్సరాల మద్య వయస్సు కలిగివుండి బిపిఎల్ కుటుంబ సభ్యులై బి.ఫార్మసి, డి.ఫార్మసి ఉత్తీ ర్ణులై ఆధార్, రేషన్ కార్డులు, ఆధాయ, కుల దృవీకరణ పత్రాలు బ్యాంకు పాసుపుస్తకం ఆధార్ లింక్ ఫోన్ నెంబర్ కలిగి ఉండాలని ఎంపిడిఓ తేజోష్ణ కోరారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్ణం

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురంలో ఆదివారం వివేకాన ందుని జయం తిని పురస్కరించుకొని ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వివేకా నందుని విగ్రహానికి పూలమాల లు వేసి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రంగస్వామి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, డాక్టర్ పద్మశ్రీ, కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ ఎస్ పిఓ డాక్టర్ ఎం.బాలాజీనాయక్, విష్ణుప్రియ, సోమశేఖర్, 1989-92 అల్యూమిని బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థు లు కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## భారతదేశం గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద



వివేకానందుని విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త

భారతదేశం గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకా నంద అని పలువురు పేర్కొన్నారు. స్వామి వివేకా నందుని జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి, దేశ భక్తిని అందరి మనసుల్లో రగిల్చిన ఇంధన శక్తి ప్రపంచానికి భారతీయ సంస్కృతిని పరిచయం చేసి భారతదేశ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందుడు అన్నారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు కేశవమూర్తి, శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, ప్రభాకర్, ఆంజనేయులు, లక్ష్మినారాయణ, నిరంజన్‌రెడ్డి, భయపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేయండి
### - పెరిగిన విద్యుత్ చార్జీలపై నిరసన తెలపండి
### - సిపిఎం నాయకులు

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

గత సార్వత్రిక ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని, నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికల హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచిందని కావున రేపు సంక్రాంతి బోగి మంటల్లో విద్యుత్ చార్జీలను దహనం చేసి విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి పత్రికా ప్రకటనలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సర్ చార్జీ, ట్రూ ఆఫ్ చార్జీ, ఇంధనపు చార్జీలతో ప్రజలపై విపరీతమైన భారం మోపుతున్నదని కావున మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పి ఎన్నికలలో తెలుగుదేశం దాని మిత్ర పక్షాలు ఓట్లు అడిగి గెలిచిన తర్వాత గత ప్రభుత్వం కంటే అదనంగా కరెంట్ చార్జీలను పెంచిందని విమర్శించారు. తెలుగుదేశం కూటమి ఎన్నికలప్పుడు ఒక మాట ఎన్నికల అయిపోయినాక ఒక మాట మాట్లాడడం ప్రజలను మో సం చేసిన వారు అవుతారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టండని నారాలోకేష్ ప్రజలకు పిలుపు ఇచ్చి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లను అమలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపుతున్నదని, కరెంటు చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నదని హెచ్చరించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరిం చుకోవాలని కోరారు.

## కుంచపు వెంకటేషులును సత్కరించిన వడ్డెర్లు



కుంచెపు వడ్డే వెంకటేషులును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 12 ప్రభాతవార్త

నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచెపు వడ్డే వెంకటేషులును గార్లదిన్నె, మర్తాడు, వడ్డెరులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వడ్డెర్ల సమస్యల గురించి చర్చించి వడ్డెర్లపై జరుగుతున్న అన్యాయా లను తెలిపి వారికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేషులు మాట్లాడుతూ.. వడ్డెర్ల కోసం, వడ్డెర్ల సమస్యలపై పోరాటం చేస్తామని, ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వడ్డెర్లందరికీ తెలియజేసి, అర్హులైన వారందరికీ వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గార్లదిన్నె, మర్తాడు, వడ్డెర కుల బాంధవులు బలరాముడు, చలపతి, తాతయ్య, కృష్ణమూర్తి, కిష్టప్ప, శేఖర్, శ్రీనివాసులు, చిదంబర రాజు, వెంకటనారాయణ, మంజునాథ్, పార్వతయ్య, ఉమామహేశ్వర్, బ్రహ్మయ్య, వడ్డే ఆది, చల్లా రామాంజినేయులు, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పండుగ సరుకులు పంపిణీ



కార్మికులకు పండుగ సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివా రం వైఎస్ఆర్‌సిపి నాయకులు తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి సంక్రాంతి పండుగకు సరుకులు గ్రామ సర్పంచు ఓబులేసు చేతులు మీదుగా అందజేశారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
### - జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలందరికీ కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలకు వీర మహిళలకు జనసేన పార్టీ సైనికులకు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట ఓబులేసు, యువ నాయకులు తోట రామ్మోహన్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సంక్రాంతి పల్లెల పండుగ, రైతుల పండుగ, అక్క చెల్లెమ్మలు ఆనందంగా గడుపుకునే పండుగ అన్నారు. బోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు, పచ్చని పైరుల కలకలతో గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకొస్తాయని వారు అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని వారు అభిలాషించారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త

వివేకానంద జయంతి సందర్భంగా 27వ డివిజన్‌లోని వివేకానంద పార్కులో జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమ ంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గయ్య చౌదరి ఆదినారా యణ, మాజీ కార్పోరేటర్ బళ్లా పల్లవి రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ పరమేష్, మైనార్టీ నాయకులు జెఎం బాషా పూలబాషా, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిసాల రాంబాబు, సరిపూటి శ్రీకాంత్ ఎన్‌బికె నారాయణ స్వామి, చెర్లోపల్లి రామకృ ష్ణ, మారుతిగౌడ్, స్టూడియో రాజు, గోవింద్, లోకేష్, వెంకటేష్‌రాయల్, నాగార్జున, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తో అభివృద్ధి ప్రకాష్ రెడ్డి సన్మానించిన నూతన మండల కన్వీనర్లు.



మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని సన్మానిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త: రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని నియోజకవర్గంలోని నూతనంగా ఎంపికైన మ ండల కన్వీనర్లు, జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, దుగ్గుమరి గోవిందరెడ్డి, బండి పవన్ కుమార్, సాకే వెంకటేశు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలవాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండలాల్లో పార్టీకి మేము చేసిన సేవలను గుర్తించి మాకు జిల్లా కార్యదర్శిగాను, మండల కన్వీనర్లుగా అవకాశం కల్పించడం జరిగిందని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా మండలాల్లోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ , ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకువచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## వైసిపి కమిటీలో సామాజిక న్యాయానికి పెద్ద పీట
### - జిల్లా కమిటీలో అన్ని వర్గాలకు న్యాయం పట్ల సర్వత్ర హర్షం



చింతకుంట మధ,



లింగాల రమేష్,



నాగన్న,



షేక్ ఖాజా,



వంకదార వెంకట కృష్ణ,



అమర్‌నాథ్

అనంతపురం సిటీ, జనవరి 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా అనంత వెంకటరామిరెడ్డిని నియమించడంతోపాటు ఇటీవల 48 మందితో జిల్లా కార్యవర్గాన్ని పార్టీ అధిష్టానం నియమించింది.

జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల నుంచి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి, సెక్రెటరీ ఆర్గనైజేషన్, సెక్రెటరీ యాక్టివిటీ, అధికార ప్రతినిధులను నియమి ంచారు. అన్ని ప్రాంతాలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు అన్ని వర్గాలకు కమిటీలో సముచిత స్థానాన్ని కల్పించారు. అంతేకాకుండా పార్టీ ఆవిర్భావం నుంచి క్రియా శీలకంగా పని చేస్తున్న నేతలకు సైతం జిల్లా కమిటీలో స్థానం కల్పించి వారికి గుర్తింపునిచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి ఉపాధ్యక్షునిగా కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శిలుగా ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌనినాగన్న, సెక్రెటరీ ఆర్గనైజేషన్‌లుగా షేక్ ఖాజా, చింత కుంట అమర్‌నాథ్, లింగాల రమేష్, మల్లెల వేణుగోపాల్, గురు శేఖర్‌బాబు, వంకదార వెంకట కృష్ణ, అధికార ప్రతినిధిగా చింతకుంట మధులను నియమించారు. అర్బన్ నియోజకవర్గంలో బిసిలు, మైనార్టీలు ఎస్సీలకు ప్రాధాన్యత కల్పించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి జిల్లా కమిటీపై ప్రత్యేక దృష్టి సారించి సామాజిక సమీకరణలతో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ఐదేళ్ల పాలనలో నామినేటెడ్ పదవుల్లో, రాజా ్యంగ బద్ధ పదవుల్లో సామాజిక న్యాయం పాటించిన రీతిలోనే జిల్లా కమిటీలో కూడా అదే పంతాన్ని అవలంభించి, అన్ని కులాలు, వర్గాలకు ప్రాధాన్యత కల్పించి ఆయా వర్గాల పట్ల వైసీపీకి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

## వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన దృశ్యం

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు స్థానిక అశోక్‌నగర్‌లోని స్వామి వివేకానంద పార్కులో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గత వారంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ, భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించడం జరిగింది. విద్యాంస్థులు స్వామి వివేకానంద వారిపై ప్రసంగాలు కొనసాగిం చారు. స్వామి వివేకానందుల వారికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సామూహిక భగవద్గీత పారాయణము గావిం చారు. స్థానిక మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, మాజీ మార్కెట్ యార్డు అధ్యక్షులు ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, హరిత మొదలగువారు పాల్గొన్నారు. వివేకానందయోగ కేంద్ర కార్యదర్శి శ్రీహనుమంతరెడ్డి, కోఆర్డినే టర్ ఈఎన్.మారుతిప్రసాద్, యోగ కేంద్ర ఇతర కార ఆయవర్గ సభ్యులు పుల్లయ్య, తారక రామయ్య, గురు రాజారావు, సుధాకర్‌మూర్తి, కృష్ణవేణి, సుశీల, కృష్ణ, నవమి తదిత రుల ఆధ్వర్యంలో నేడు యోగ పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొని వివేకానంద జయంతిని విశేషంగా జరుపుకున్నారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, ఎంపిక చేసిన కొంత మంది విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులలో విజ్ఞాన యాత్ర ఉచితంగా తీసుకెళ్ళడం జరుగుతుందని యోగ కేంద్ర సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తి యోగ అవార్డుతో కాపిడి శ్రీపాల్‌రెడ్డిని వివేకానంద యోగ కేంద్రం తరపున సన్మానించారు.

## నాకు ఎటువంటి పదవులు వద్దు, నేను పార్టీ కార్యకర్తగా పనిచేస్తాను.
### రాప్తాడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తాటిచెర్ల నాగేశ్వర్‌రెడ్డి



తాటిచెర్ల నాగేశ్వర్ రెడ్డి

అనంతపురం రూరల్,జనవరి 12 ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి పార్టీలో నాకు ఎటువంటి పదవులు కానీ, బాధ్యత లు కానీ వద్దు నేడు పార్టీలో ఒక కార్యకర్త, ఓటరుగా పనిచేస్తానని రాప్తాడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాటిచెర్ల నాగేశ్వర్ రెడ్డి పడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్సీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ,మరియు రాప్తాడు నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే మరియు సమన్వయ కర్త శ్రీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి భీమిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, తాటిచర్ల నాగేశ్వర్ రెడ్డి అను నేను తమరికి నమస్కరిస్తూ తెలియజేయడం ఏమనగా వైస్సార్సీపీ అధ్యక్షకు లు మాజీ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ నన్ను గుర్తించి పుట్టపర్తి జిల్లా వైస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించారు.. అందుకు మీకు పార్టీ లోని పెద్దలందరికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అయితే నాకు గతంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ను అదేవిదంగా రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్పర్సన్ పదవి ని నాకు ఇచ్చిగౌరవించారన్నారు. పార్టీ బలోపేతానికి, పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాని అయన తెలిపారు. ఇప్పుడు నేను రాజకీయా లకు దూరంగా ఉంటున్నా ను, కావున నాకు ఎటువ ంటి పదవులు అవసరం లేదు, ఇప్పుడుపా ర్టీలో పార్టీ బలోపే తం చేయ దానికి పనిచేస్తున్న వారు చాలామంది ఉన్నారని అదేవిధంగా మన పార్టీ స్థానిక నాయ కుల దగ్గర కూడా బాగా గుర్తింపు పొందిన .వారు కూడా పార్టీ బలోపేతం చేయడానికి, రాబోయే రోజుల్లో పార్టీ ని అధికారం లోకి తీసుకొని రావడానికి ఎనలేని కృషి చేస్తున్న వారిని గుర్తించి వారికి పార్టీలోని ఉన్నత పదవులు ఇచ్చి వారి కృషికి తగిన రీతిన గౌరవించాలని మనవి చేస్తూ నేను పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ఉండి పార్టీ కి పనిచేయాలని నిర్ణయం తీసుకొవడం జరిగిందని కావున నాకు ఇచ్చిన పదవిని మరొకరికి ఇవ్వవలిసిందిగా కోరుకొంటున్నాని భీమిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో టి. భవేశ్‌కు బంగారు పతకం.



టి భవేష్.

అనంతపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :బాపట్ల జిల్లా రేపల్లెలో ఈనెల 11, 12 వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్2025 పోటీల్లో అనంతపురానికి చెందిన డాక్టర్ లక్ష్మీనరసప్ప, మమత దంపతుల కుమారుడు అండర్10 విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. ఈ విద్యార్థి వయస్సు కేవలం 9 ఏళ్ళు. గత మూడేళ్ళ నుండి మనీంద్ర మాస్టర్ ఆధ్వర్యంలో ఎంబి తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాన్ని సాధించడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం గమనార్హం. ఏడేళ్ళ వయసులోనే తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టి.ఎఫ్.ఐ), ఏపీ తైక్వాండో అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ వారిచే ఎల్లో బెల్ట్ మరియు గ్రీన్ బెల్ట్ తో గుర్తింపు పొందాడు. గత ఏడాది ప్రకాశం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కూడా బ్రాంజ్ మెడల్ తోపాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ రకాల పతకాలతో మెరిశాడు. విద్యార్థి సాధించిన ఈ ఘనతకు తల్లిదండ్రులు, మాస్టారు హర్షం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్ సీపీ నాయకుడు ముస్తఫాని పరామర్శించిన వైసీపీ నాయకులు.



వైఎస్ఆర్సిపి మైనార్టీ ముస్తాపన పరామర్శిస్తున్న వైసిపి నాయకులు.

అనంతపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం కురుగుంట పంచాయతీ వై.యస్.ఆర్ కాలనీ కి చెందిన ముస్తఫా ని అనంతపురం లోని కిమ్స్ సవేరా హాస్పిటల్ లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స పొందుతున్నారు. విషయం ను తెలుసుకున్న మాజీ ఎంపీ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్, రాప్తాడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బెడుదూరు గోపాల్ రెడ్డి, చియేడు సర్పంచ్ గంగాధర్ రెడ్డి , రాప్తాడు నియోజకవర్గం వైయస్ఆర్సిపి సీనియర్ నాయకు డు భూమా నంద మహానంద రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ మిషన్ మెం బెర్ రాజారామ్,రాష్ట్ర బి.సి అధ్యయన కమిటీ మెంబర్ ధనుంజ్జ యయాదవ్, జడ్పీటీసీ మెట్టు గోవింద రెడ్డి,సత్య నారాయణ రెడ్డి,ఓబిరెడ్డి, పోలేపల్లి సర్పంచ్ పూలకుంట శివారెడ్డి , ఇటుకులపల్లి మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి గౌడ్ ,కుంటిమద్ది రమేష్ ,నసనకోట ముత్యాలు, గంగులకుంట చిట్ర వెంకట రాముడు, కేసి మల్లికార్జున ,రమేష్ రెడ్డి ,సోము శేఖర్ రెడ్డి ,పోలేపల్లి సూరి ,తాటిచెర్ల సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి, పులేటిపల్లి సర్పంచ్ భాస్కర్ రెడ్డి ,బొగ్గు సిద్దప్ప, కొడిమి సర్పంచ్ సుబ్బి రెడ్డి , తదితర వైస్సార్సీపీ నాయ కులు మహానంద రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు హాస్పిటల్ కి వెళ్లి ముస్తఫా ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని ఆర్థిక భరోసా కల్పించారు.

## చియ్యేడు లో సంక్రాంతి సంబరాలు సిజన్ 4 ప్రారంభం.



చియ్యేడు గ్రామంలో క్రీడాపోటి లు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో సంక్రాంతి సిజన్ 4 సంబరాలను ఆదివారం 12 తేదీ నుంచి బుధవారం 15012025 వ తేదీ వరకు గ్రామ యువకుల కోరిక మేరకు క్రికెట్, కబడి, వాలీబాల్ మరియు బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించడం జరిగిందని కావున ఈ పోటీలలో గ్రామ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. క్రికెట్ మరియు బ్యాట్మింటన్ పోటీలను స్పాన్సర్ చేస్తున్న వారు ముస్టురు లక్ష్మి నారాయణ మరియు తలారి చెంద్రాయుడు,పుల్లయ్య కబడి పోటీలను స్పాన్సర్ చేస్తున్న వారు పెద్దగొర్ల సుబ్బా రెడ్డి మరియు వైస్ ఎంపీపీ పెద్దగొర్ల కృష్ణా రెడ్డి, అదేవిదంగా వాలీబాల్ పోటీలను స్పాన్సర్ చేసిన వారు తాతి రెడ్డి గారి ఎర్రిస్వామి రెడ్డి మరియు కూరపాటి దివాకర్ రెడ్డి.క్రికెట్ జూనియర్ పోటీలను మీ సేవ బషీర్ స్పాన్సర్ చేశారు. అనంతరండీలర్ నెట్టికంటి తిరుపాల్ ఆదివారం మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు.

ఎటిపి04: ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## లారీ డ్రైవర్ మృతి చెందిన నటరాజు కుటుంబానికి లారీ డ్రైవర్ క్లీనర్స్ ఎఐటియుసి ఆధ్వర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సహాయం
### - ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జోరాజారెడ్డి

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని గత కొన్ని సంవత్సరాలు నుంచి లారీ డ్రైవర్‌గా పని చేస్తున్న నటరాజు కొన్ని రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్‌తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఐటియుసి నాయకులు వారి కుటుంబానికి ఆదివారం అనంతపురం నగరంలోని తపోవనంలో ఉన్న లారీ డ్రైవర్స్ క్లీనర్స్ ఆఫీస్ కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర ఇశ జె.రాజారెడ్డి, గౌరవ అధ్యక్షులు పి.నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, చేతుల మీదుగా 30 వేల రూపాయల చెక్కు కొడుకు భరత్ సాయికు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారి కుటుంబానికి అన్ని విధ్యాలుగా అండగా ఉంటాం, ఎన్నో సంవత్సరాల నుంచి ప్రమోద్ శాతం మరణించిన లారీ డ్రైవర్స్ కానీ క్లీనర్స్ కానీ ఎఐటియుసిగా అన్ని విధాలు అండదండలుగా ఉంటున్నామని, డ్రైవర్స్ ప్రాణాలరచేతిలో పెట్టుకుని ఉంటారని, ప్రభుత్వం నుంచి మరణించిన వారికి ఆర్థిక సాయం అందించాలని, హెల్త్ ఇన్సురెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి.చింజీవి, లారీ డ్రైవర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, ట్రెజరర్ సైఫ్ లఖన్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు.



వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త: వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం 27 వ డివిజన్ లోని వివేకానంద పార్క్ లో జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్సులు బుగ్గయ్యచౌదరి, ఆదినారాయణ, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ పరమేష్,జిల్లా తెలుగుయువత అధికారప్రతినిధి శిరిశాల రాంబాబు,సరిపూటి శ్రీకాంత్, మైనారిటీ నాయకులు జేమ్ బాషా,పూల బాషా, ఎన్.బి.కె నారాయణ స్వామి,చెర్లోపల్లి రామకృష్ణ,మారుతి గౌడ్, స్టూడియో రాజు, గోవింద్, లోకేష్,వెంకటేష్ రాయల్, నాగార్జున,శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

